RNI No.: APTEL/2022/83523

వసంత ప్రభ
తెలుగు దిన పత్రిక

సంపుటి (Volum) -04 సంచిక (Issue)-65 విజయవాడ | బుధవారం 27 ఆగష్టు 2025 | పేజీలు : 4 | వెల : రూ. 2/-

## తెలుగు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు: సీఎం చంద్రబాబు

**అమరావతి: ప్రభ ప్రతినిధి :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా చంద్రబాబు తన సందేశాన్ని వెలువరిస్తూ, ప్రజలు నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఆ గణనాథుడు అందరినీ అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.


## సెక్యూరిటీగార్డ్స్ కావలెను

లిబర్టీ ఎస్ బి క్యు ప్రైవేట్ లిమిటెడ్..
అంకూల్ పాటూర్ గ్రామం, చిల్లకూరు
మండలం తిరుపతి జిల్లా
సంప్రదించు నెంబర్లు,
9908515099,
9502006229,
8185098377
జీతం...రూ. 13000.00


# రొటీన్ సమావేశాలు వద్దు.. ప్రజల కోసం పనిచేయండి: బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి: ప్రభ ప్రతినిధి :** రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 231 ఎస్ఎల్ బీసీలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సమీక్ష చేసిన సీఎం.. వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రొటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రొటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్ పుట్ ఇవ్వాల్సి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని చెప్పుకొచ్చారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్ట్స్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.



## మట్టి వినాయకుడిని పూజించండి... పర్యావరణాన్ని కాపాడండి: పవన్ కల్యాణ్

**అమరావతి: ప్రభ ప్రతినిధి** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వినాయక చవితి విశిష్టతను వివరించారు. హైందవ పండుగలలో కొన్నింటిని కొన్ని ప్రాంతాల్లోనే నిర్వహించుకుంటారని, కానీ వినాయక చవితిని మాత్రం ప్రపంచంలోని హిందువులంతా ఒక్కటిగా జరుపుకుంటారని ఆయన అన్నారు. అంతటి విశిష్టమైన ఈ పండుగ సందర్భంగా గణనాథుని భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణాలకు అధిపతి లంబోదరుడని, ప్రజలు తలపెట్టే అన్ని శుభ కార్యక్రమాలకు విఘ్నాలు కలగకుండా చూడాలని ఆ పార్వతీ తనయుడిని వేడుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఎప్పటిలాగే ఒక విన్నపం చేస్తూ మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

## దివ్యాంగులతో ఆటలా?: కూటమి ప్రభుత్వంపై యాంకర్ శ్యామల ఫైర్




**అమరావతి: ప్రభ ప్రతినిధి** రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్ల కోసం ప్రభుత్వం చేపడుతున్న రీ-వెరిఫికేషన్ ప్రక్రియ వారి ప్రాణాల మీదకు తెస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వ వైఖరి కారణంగానే దివ్యాంగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబుకు శాపనార్థాలు పెట్టారు. పెన్షన్ పొందాలంటే దివ్యాంగులు తమ అంగవైకల్యాన్ని మళ్లీ నిరూపించుకోవాలని ప్రభుత్వం చెప్పడం దారుణమని ఆమె మండిపడ్డారు. కళ్లెదుట కనిపిస్తున్న వైకల్యాన్ని రీ-వెరిఫికేషన్ పేరుతో అవమానించడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ తీరు వారిని మానసికంగా తీవ్ర క్షోభకు గురిచేస్తోందని అన్నారు. ఇటీవల పల్నాడు జిల్లా ముప్పాళ్ల గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద రామలింగారెడ్డి అనే దివ్యాంగుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఆమె గుర్తుచేశారు. అలాగే, కొద్ది రోజుల క్రితం మరో దివ్యాంగుడి కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ప్రభుత్వంలో చలనం రావాలంటే ఇంకా ఎంతమంది దివ్యాంగులు ప్రాణాలు అర్పించాలని ఆమె ప్రశ్నించారు. "దివ్యాంగులతో ఆటలా? చంద్రబాబు గారూ, ఈ పాపం మిమ్మల్ని ఊరికే వదలదు" అంటూ ఆమె తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే ఈ వేధింపులు ఆపి, దివ్యాంగులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.



## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు: షర్మిల

**అమరావతి: ప్రభ ప్రతినిధి** దివ్యాంగుల పెన్షన్ల రీ-వెరిఫికేషన్ పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను వేధిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. అనర్హులను ఏరివేసే నెపంతో, అర్హులైన దివ్యాంగుల పింఛన్లను సైతం తొలగించి వారి పొట్టకొట్టాలని చూడటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల మానవత్వంలేదంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ, "బోగస్ పెన్షన్లను గుర్తించి, దొంగ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్న వారిని ఏరివేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. అలాంటి సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఆ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. రీ-వెరిఫికేషన్ పేరుతో ఏళ్ల తరబడి పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న నిజమైన వికలాంగులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు" అని అన్నారు. ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన 1.20 లక్షల మందిలో అత్యధికులు అర్హులే ఉన్నారని తమకు సమాచారం అందిందని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన అనర్హుల జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. "వికలాంగుల జీవితాలతో రాజకీయాలు చేయడం తగదు. ప్రభుత్వం వారి పట్ల మానవత్వంతో వ్యవహరించాలి. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని ఆమె హితవు పలికారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే జోక్యం చేసుకోవాలని షర్మిల కోరారు.

## భారతదేశం, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది గర్వించదగిన మైలురాయి: సీఎం చంద్రబాబు

**భారత నౌకాదళంలో చేరిన ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి**

**విశాఖపట్నంలో ఘనంగా జరిగిన జలప్రవేశ కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం**

**ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికి నిదర్శనమన్న సీఎం చంద్రబాబు**

**తూర్పు తీరంలో పెరగనున్న నౌకాదళ సామర్థ్యం**

**అమరావతి: ప్రభ ప్రతినిధి** భారత నౌకాదళం తన శక్తిని మరింత పెంచుకుంది. అత్యంత ఆధునిక సాంకేతికతతో నిర్మించిన రెండు స్టెల్త్ యుద్ధనౌకలు 'ఐఎన్ఎస్ ఉదయగిరి', 'ఐఎన్ఎస్ హిమగిరి' మంగళవారం విశాఖపట్నం తీరంలో లాంఛనంగా నౌకాదళంలో చేరాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ నౌకలను దేశానికి అంకితం చేశారు. ఈ చారిత్రక ఘట్టానికి విశాఖపట్నం వేదిక కావడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలిచింది. ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన ఈ యుద్ధనౌకలు 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. 75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానం, విడిభాగాలను ఉపయోగించి వీటిని నిర్మించారని, వందలాది దేశీయ ఎంఎస్ఎంఈలు ఈ నిర్మాణంలో పాలుపంచుకున్నాయని ఆయన తెలిపారు. ఇది యుద్ధనౌకల రూపకల్పన, నిర్మాణ రంగంలో దేశ స్వావలంబనకు నిదర్శనమని ఆయన కొనియాడారు. 'ఉదయగిరి', 'హిమగిరి' నౌకల చేరికతో భారత నౌకాదళ పోరాట సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ముఖ్యంగా తూర్పు తీరంలో దేశ సముద్ర ప్రయోజనాలను కాపాడటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని రక్షణ వర్గాలు భావిస్తున్నాయి.

## లిక్కర్ స్కామ్‌లో నిందితులకు మళ్లీ రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, ప్రభ ప్రతినిధి** మద్యం కుంభకోణం కేసులో నిందితులకు రిమాండ్ల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో 12 మంది నిందితులకు సెప్టెంబర్ 3వ తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. ఈ మేరకు ఏసీబీ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రిమాండ్ పొడిగించిన నేపథ్యంలో 12 మంది నిందితులను వివిధ జైళ్లకు పోలీసులు తరలిస్తున్నారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ పి.మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. మిగిలిన 9 మంది నిందితులను విజయవాడ జైలుకు... అలాగే మరో ఇద్దరు నిందితులను గుంటూరు జైలుకు పోలీసులు తరలించారుమరోవైపు ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు రాజ్ కసిరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమోదైన కేసును ఆయన ఖండించారు. కస్టోడియల్ విచారణ అని సిట్ తనను అరెస్ట్ చేసిందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర ఎక్కడా లేదని పేర్కొన్నారు. తన తప్పు ఎక్కడా లేకపోయినా.. ఆధారాలు సృష్టించారని రాజ్ కసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కానీ.. ప్రస్తుతం కానీ ఇప్పటి వరకు తనపై ఒక్క కేసు కూడా లేదని గుర్తు చేశారు. ఈ ఒక్క లిక్కర్ కేసులో తప్ప ఇప్పటివరకు తాను మరో కేసులో అరెస్ట్ కాలేదన్నారు. అయితే హైదరాబాద్, శంషాబాద్‌లోని విల్లాలో లభ్యమైన రూ.కోట్లు తనవైతే.. వాటిపై తన వేలి ముద్రలు ఉంటాయని వివరించారు. అయినా అంత సొమ్ము ఒకే వ్యక్తి వద్ద ఉంటుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ మద్యం కుంభకోణంలో సిట్ విచారించిన 300 మందిలో ఏ ఒక్కరూ తనకు తెలియదన్నారు. ఈ 300 మందిలో ఒక ఐదుగురిని విచారించి.. వారికి తాను తెలుసేమో మీరే అడగండని తెలిపారు. ఈ కేసులో చాలా మంది పేర్లు తాను తొలిసారిగా వింటునానని రాజ్ కసిరెడ్డి తెలిపారు

# క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం.. ఇక మనమే గ్లోబల్ హబ్: ప్రధాని మోదీ

**అహ్మదాబాద్** ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు. భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి.



# సంపాదకీయం

## వైసీపీ చాన్స్ ఇస్తున్నా కాంగ్రెస్ తీసుకోవడం లేదా ?

రాజకీయాలలో చాన్సు అన్నది సాధారణంగా ఎవరూ ఇవ్వరు. పట్టుదలగా శ్రమించి తీసుకోవాలి. కొన్ని సార్లు అవతల వారు చేసే చర్యల మూలంగా చాన్సులు అలా వస్తూ ఉంటాయి. వాటిని తీసుకునే దానిని బట్టే ఇవతల పక్షం రాజకీయంగా ఎదగడం అన్నది ఉంటుంది. ఏపీలో చూస్తే కాంగ్రెస్ ని దెబ్బ కొట్టి వైసీపీ ఆవిర్భవించింది. వైసీపీ ప్రధాన ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ నుంచి వచ్చినదే. అలా వైసీపీ ఏపీలో ఒక బలమైన ప్రాంతీయ పార్టీగా స్థిరపడింది అయితే వైసీపీ అధినాయకత్వం వరుసగా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల మూలంగా వైసీపీ ఇబ్బంది పడుతోంది.వైసీపీకి ఉన్న ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ నుంచి వచ్చిన ట్రెడిషనల్ ఓటు బ్యాంక్. ఈ ఓటు బ్యాంక్ బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా ఉంటుంది. అయితే వైసీపీ మాత్రం రైట్ వింగ్ విధానాలకే మద్దతుగా నిలుస్తోంది. అంటే కుడి భావజాలం కలిగిన బీజేపీకి అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. దానికి వైసీపీ చెబుతున్న లాజిక్ అయితే ఎక్కడా సరిపోవడం లేదు అని అంటున్నారు. కాంగ్రెస్ తో తమకు జాతి వైరం కాబట్టి బీజేపీకి మద్దతు అన్నది కూడా అంతగా అతికినట్లుగా లేదని అంటున్నారు. కాంగ్రెస్ వద్దు అనుకుంటే బీజేపీ మాత్రం ఎందుకు ముద్దు అన్న ప్రశ్నలు వస్తున్నాయి.ఇక చూస్తే కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన వైఎస్ జగన్ వెంట కాంగ్రెస్ వరాలు అనుసరించాయి. అలా హార్డ్ కోర్ ఓటు బ్యాంక్ కూడా వైసీపీకి పెట్టని కోటగా మారింది. ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు ఒకనాడు కాంగ్రెస్ కి బలమైన ఓటర్లుగా ఉన్నారు. కానీ కాలం కలసిరాక ఏపీలో కాంగ్రెస్ ప్రభావం కోల్పోయింది. పదేళ్ళ తరువాత తెలంగాణాలో ఏదో విధంగా అధికారం సంపాదించుకున్న కాంగ్రెస్ కి ఏపీలో మాత్రం పట్టు చిక్కడం లేదు. మూడు వరస ఎన్నికల్లో పార్టీ దారుణంగా దెబ్బ తినిపోయింది.వైసీపీలో ఉన్న కీలక వర్గాలకు బీజేపీతో అసలు పడదనే అంటారు. కానీ వైసీపీ అధినాయకత్వం మాత్రం ప్రతీ విషయంలో మద్దతుగా ఉండడం పట్ల వారంతా గుర్రుగా ఉన్నారని అంటున్నారు. అయితే వారికి వేరే ఆల్టర్నేషన్ లేకుండా ఉందని చెబుతున్నారు ఈ వర్గాలు తెలుగుదేశం వ్యతిరేక రాజకీయ పంథాను ఎంచుకున్నాయి. అందుకే ఇపుడు కాంగ్రెస్ గట్టిగా నిలబడితే మాత్రం ఈ వర్గాలు తిరిగి తమ మాతృ సంస్థ వైపు చూసే అవకాశం ఉంది అని అంటున్నారు. అయితే ఏపీలో కాంగ్రెస్ ని రేసులో నిలిపే ధీటైన నాయకత్వమే ఇపుడు కావాల్సి ఉందని అంటున్నారు. అది జరిగిన నాడు వైసీపీకి ఇబ్బంది తప్పదని అంటున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంత బద్ధంగా పనిచేయాల్సి ఉంటుందని నేల విడిచి సాము చేస్తే జాతీయ పార్టీలు అయినా ప్రాంతీయ పార్టీలు అయినా ఇబ్బందులు పడతాయని చెప్పేందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని అంటున్నారు.

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో విద్యార్థినీలకు డిఫెన్స్ నేర్పిన సిఆర్పిఎఫ్ జవాన్లు .

పీలేరు నియోజకవర్గం ఆర్ సి **ఇన్చార్జ్ ప్రభ ప్రతినిధి** 26బీ కలికిరి మండలం పత్తేగడ గ్రామపంచాయతీ నగిరిపల్లి గ్రామం దగ్గర మంగళవారం సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ కార్యాలయం నందు సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ కమాండెంటో రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్ లో భాగంగా సి ఆర్ పి ఎఫ్ జవాన్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సి ఆర్ పి ఎఫ్ కమాండెంట్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. మన భారతదేశంలో ఉన్న వైవిధ్యం మధ్య ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ ప్రభుత్వం చేపట్టిన ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్ లో భాగంగా సిఆర్పిఎఫ్ జవాన్లకు శిక్షణ ఇస్తున్న సందర్భంలో ఎస్ డబ్ల్యూ ఆర్ ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినిలకు వారి ఆత్మ రక్షణ కొరకు ఒంటరిగా ఉన్నప్పుడు తమను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను నేర్పించడం జరిగినదని, తద్ తద్వారా భారతదేశంలో ఐక్యత బలం వైవిధ్యం ఉన్నట్లు తెలియజేస్తున్నామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గులాబ్ జాన్ సీఆర్పీఎఫ్ జవాన్లు డాక్టర్ రామకృష్ణ టి లిఖిత మాధవి శైలజ రాజేంద్రప్రసాద్ బాలికలు పాల్గొన్నారు.

## మరిపెడ లో రైతుల యూరియా కోసం ధర్నా

### రైతుల పక్షాన నిలిచినమాజీ మంత్రి రెడ్యా నాయక్



**ప్రభ మరిపెడ** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంమరిపెడ మండల కేంద్రంలోనిరైతుల యూరియా కోసం మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనమాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ , ఖమ్మం,వరంగల్ ప్రధాన రహదారిపై యూరియా ఎరువు కోసం రైతులు బారీ ధర్నాకు దిగారు. మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మాట్లాడుతూ ,వరి సాగు ప్రధానంగా ఆధారపడి ఉన్న ఈ ప్రాంతంలో రైతులు యూరియా కోసం కష్టాలు పడుతున్నారు. వ్యవసాయానికి అత్యవసరమైన ఎరువులు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. రైతుల సమస్యలు పట్టించుకోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన వాగ్దానాలను మరచిపోయింది. యూరియా అందక రైతుల పరిస్థితి రోజు రోజుకు దారుణంగా మారుతోంది. కష్టాల్లో ఉన్న రైతులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైంది,అని రెడ్యా నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. వ్యవసాయం పట్ల కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు. వరి పొలాల్లో పంటలు ఎండిపోతున్నా, రైతులు ఆందోళన చేస్తుంటే చూసేదే లేదు. ఇంత జరుగుతున్నా పట్టించుకోవడం పాపాన పోలేదు అని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే తీరుపై కూడా రెడ్యా నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఎమ్మెల్యే రైతులు కష్టాల్లో ఉన్న ఈ సమయంలో కనిపించడంలేదు. నియోజకవర్గంలో ఉండాల్సిందిపోయి ఉంటే హైదరాబాద్‌లో లేకుంటే సూర్యాపేట హాస్పటల్లో ఆపరేషన్లు చేసుకుంటూ ఉంటున్నాడు, ప్రజలకు అవసరమైనప్పుడు కనిపించని నాయకులు ఏం ఉపయోగం,అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి ప్రతి ఎమ్మెల్యేకు ఐదు కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నాఅవి రైతుల కోసం వినియోగించకుండా 10 శాతం కమిషన్లతో పండుగ చేసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.రాష్ట్రంలోని అన్ని సహకార సొసైటీలకు తక్షణమే సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పంటలే కాపాడితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిలబడుతుంది. రైతులు బతికితేనే మనం బతుకుతాం. అందుకే యూరియా కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలిఅని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, డీఎస్ రవిచంద్ర, కుడితి మహేందర్ రెడ్డి, నలబోలు ప్రవీణ్ రెడ్డి,గుగులోతు రాంబాబు, తేజావత్ రవీందర్,గుగులోతు వెంకన్న,బాల్ని మాణిక్యం,తాళ్లపల్లి శ్రీనివాస్,గాదె అశోక్ రెడ్డి,తాళ్లపల్లి రఘు, గండి మహేష్ , నామ సైదులు, వల్లూరి చెన్నారెడ్డి, డి ఎస్ రాంసింగ్, బంటు ఉపేందర్, దుండి మురళి, రేఖ వెంకటేశ్వర్లు, ఎడెల్లి పరుశు రాములు, మాచర్ల భద్రయ్య, గణేష్, పానుగోతు వెంకన్న, బాదావత్ హాతిరాం, గంట్ల మహిపాల్ రెడ్డి, రాంపల్లి రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## తాగు నీరు అందక ఇబ్బంది పడుతున్న ప్రజలు



**ఖాజీపేట ప్రభ ప్రతినిధి**ఖాజీపేట మండలం తవ్వారిపల్లి గ్రామం లో సాలి గారి వీధి మరియు సారాయి వీధి, రచ్చబండ వీధి, ఈ నాలుగు వీధుల చుట్టుపక్కల గత 15 రోజులుగా మంచి నీరు అందక గ్రామంలోని అ నాలుగు విధులలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, ఈ సమస్య ను స్థానిక సచివాలయం లోని ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరు కు తెలియజేయగ సరిగా స్పందించకపోవడంగమనార్హం,నీటి సరఫరా జరగడం లేదు పై అధికారులను అడగ్గా తప్పుడు సమాధానాలు ఇస్తూ గతంలో ఇదే మాదిరిగా చేసినా అధికారులు పట్టించుకోలేదు తప్పక ఐదు రోజులుగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం ఆర్డబ్ల్యూఎస్ సచివాలయం వారు కానీ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాని ఫోన్ చేసిన స్పందించకపోగా వారు ఎక్కడో 40 కిలోమీటర్ల అవతల సంసారం ఉంటూ అదే విధంగా కాజీపేట మండలంలో ఏ గ్రామాన్ని కూడా సరైన సందేశం ఇచ్చిన పాపం లేదు పంచాయతీ సెక్రటరీలు ప్రెసిడెంట్లు ముసుగులో ములపాకు నీటిని సరఫరా చేయకపోగా తప్పుడు సమాధానాలు ఇస్తూ తప్పుడు బిల్లులతో బిల్లులు మాత్రం చేసుకుంటూ చాలా వరకు నీటి సమస్యలు అధిగమించడం లేదు ములపాకు పైపులైనుకు సుంకేసుల నుండి తవ్వారిపల్లి గ్రామం వరకు ఎక్కడ పడితే అక్కడ అన్ ఆర్థరైజెడ్ గా పైపింగ్ తీసారు వీటిని తొలగించే సక్రమమైన దారిలో నీళ్లు నడపాలని కోరగా మీరు ఎవరికైనా చెప్పకుండానే సమాధానాలు ఇస్తున్నారు కనీసం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పర్యవేక్షణ లేకపోగా ఫోన్ ద్వారా కూడా సమాధానం చెప్పే పరిస్థితుల్లో లేరు మీరు ఎక్కడో 40 కిలోమీటర్ల అవతల నివాసం ఉంటూ ప్రజల సేవ చేస్తున్నట్టు చెప్పుకుంటూ అధికారులను మభ్యపెడుతున్నారో ఉన్నతాధికారులు దీనిపైన చర్యలు తీసుకొని మా గ్రామం తవారిపల్లెకి ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా సమస్యను పరిష్కారం చేయగలరని మనవి చేసుకుంటూ జిల్లా కలెక్టర్ వారికి మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి విన్నపం చేస్తున్నాము అని యస్ ఆర్ ప్రతాప్ రెడ్డి అక్షర సైన్యం ఎడిటర్ ఖాజీపేట తెలియజేసారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం.




**పీలేరు ఆర్సి ఇంచార్జ్ ప్రభ ప్రతినిధి** 26 బీపీలేరు మండలంలో మంగళవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి ,సాయిబాబా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య ,ప్రభాకర్, రాజుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ,ఈ సందర్భంగా కోటపల్లి బాబు రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని 2000 మట్టి విగ్రహాలను ప్రజలకు వితరణ చేయడం జరిగిందన్నారు , అంతేకాకుండావిగ్రహాల తయారీలో వినియోగించే రకరకాల రసాయనిక పదార్థాలతో వాతావరణం కాలుష్యం అవుతుందన్నారు,నీటిలో కరగని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, పిఓపి దానికి వినియోగించే రంగులతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు, పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంట మట్టి విగ్రహాల వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, శ్రీ అంకాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, రెడ్డి ముని, సాయిబాబా సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిగణపతినిపూజిద్దాం కాలుష్యాన్ని నివారిద్దాం

**రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.**

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా**



**జిల్లా ఇంచార్జ్ ఆగస్టు 26 (ప్రభ ప్రతినిధి ):** మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడి, కాలుష్యాన్ని నివారిద్దామని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మరియు మదనపల్లి నియోజకవర్గ ప్రజలందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంత సకల సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. వినాయక చవితి పండుగతో గణనాథుని ఆశీస్సులతో మీరు చేపట్టిన ప్రతి పనిలో విఘ్నాలన్ని తొలిగిపోయి ఎల్లప్పుడూ అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటురీ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహ బొమ్మలను పెట్టుకోవడం చాలా శ్రేయస్కరం.

**పీలేరు ఆర్సి ఇంచార్జ్ ప్రభ ప్రతినిధి 26 బీ** కలికిరి మండల కేంద్రంలో మంగళవారం రెడ్డివారి పల్లి గ్రామంలో



సింగల్ విండో అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి, నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, ఏఎంసి మార్కెట్ చైర్మన్ జి మాలతి ,సిఐ అనిల్ కుమార్ ,దినకర బాబుల ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక విగ్రహ బొమ్మకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయకుడి విగ్రహ బొమ్మలను పెట్టుకోవడం చాలా శ్రేయస్కరమని అన్నారు,అంతేకాకుండావిగ్రహాల తయారీలో వినియోగించే రకరకాల రసాయనిక పదార్థాలతో వాతావరణం కాలుష్యం అవుతుందన్నారు,నీటిలో కరగని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, పిఓపి దానికి వినియోగించే రంగులతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు, పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంట మట్టి విగ్రహాల వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి.





**పీలేరు నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ ప్రభా ప్రతినిధి** 26 బీకలికిరి మండల కేంద్రంలో మంగళవారం హెచ్ ఈ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 104 వాహనం ద్వారా వైద్య శిబిరాన్ని నిర్వహించారు ,ఈ సందర్భంగా హెచ్ ఇ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. గ్రామాలలో నివాసముంటున్న ప్రజలు ప్రతి రోజు తమ వ్యక్తిగత శుభ్రతను పాటించాలన్నారు, అంతే కాకుండా గ్రామాలలో రైతులు వ్యవసాయదారులు ఉన్నారని వారు ప్రతి ఉదయం పశువుల పేడ గందరం లాంటి గడ్డిని తీసివేస్తూ ఉంటారని అలాంటివారు చాలా పరిశుభ్రంగా ఉండాలన్నారు, అంతేకాకుండా తల్లులు బిడ్డలకు ఆహారం తినిపించేటప్పుడు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు, తల్లులు పిల్లలకు పాలిచ్చేటప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు, కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే నీరు చాలా త్రాగాలని అన్నారు , మన ఇండ్లలో మురికి నీటిని పనికిమాలిన కుండలలో ఉండకుండా చేయాలన్నారు, దోమలు పోవాలంటే వేపాకు పొగ వేయాలన్నారు, ప్రతి రోజూ ఉదయం ప్రజలు పిల్లలు కానీ బాత్రూంలోకి వెళ్లి వస్తూ ఉంటారని అలాంటప్పుడు వారి చేతులు సబ్బుతో కడిగి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు, గ్రామాలలో ప్రజలకు పిల్లలకు అవసరమైన మందులను పంపిణీ చేశామన్నారు.

## మరిపెడ మున్సిపల్ కేంద్రంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు ప్రజల్లో భయాందోళనలు



**ప్రభ మరిపెడ** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంమరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రజలు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కల బారిన పడుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం వేళ ఉద్యోగాలకు వెళ్లేవారు, పనులకు వెళ్లేవారు , విద్యార్థినీ,విద్యార్థులు,స్కూలుకు వెళ్ళే వారికి కుక్కల సమస్య తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.గుంపులు, గుంపులుగా తిరుగుతున్న కుక్కలు రాత్రివేళల్లో మరింత బెడద పెంచుతున్నాయి. చిన్నపిల్లలు, మహిళలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కుక్కలు దాడి చేసి గాయపడిన ఘటనలు చాలానే ఉన్నాయి ప్రజలు మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది. తక్షణమే కుక్కల సమస్యను నియంత్రించే చర్యలు తీసుకోవాలని, రాత్రివేళల్లో కుక్కల సంచారాన్ని అరికట్టాలని, విజ్ఞప్తి చేస్తున్నారు.మరిపెడ మున్సిపల్ అధికారులు కుక్కల సమస్యను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి మరింత విషమించవచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు సురక్షితంగా రోడ్లపై నడిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు, స్థానిక ప్రతినిధులు ముందుకు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు

## శ్రీ రెడ్డెమ్మ దేవతను దర్శించుకొన్నసీఐ రాఘవరెడ్డి.



**జిల్లా ఇంచార్జ్ ఆగస్టు 26(ప్రభ ప్రతినిధి):**అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లి లో రెడ్డమ్మ దేవస్థాన మాజీ ధర్మకర్త శేషాద్రి నాయుడు రెడ్డమ్మ దేవస్థానము నందు మంగళవారం వాయల్పాడు సర్కిల్ ఇన్స్ పెక్టర్ రాఘవ రెడ్డికి ఆలయ మర్యాదలతో దర్శనం చేయించి , ఆలయ పూజారి చేత సత్కరించడం జరిగింది. ఆలయ విశేషాలను, చరిత్ర ను ఆయన కు వివరించడంతో అమ్మ వారి మహిమలు, సంతానం ఇచ్చే తల్లి గా భక్తుల నమ్మకం గురించి తెలుసుకున్న సిఐ ఆశ్చర్యం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో అశోక్, చంగల్ రాయుడు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు ఏ డి సి పి రామకృష్ణ సూచనలు



**విజయవాడ (ప్రభ ప్రతినిధి)**విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్కే ఫంక్షన్ హాల్ ది 26- 08- 2025న వినాయక చవితి పండుగ సందర్భంగా, వినాయక విగ్రహాలు పెట్టుకొని ఆర్గనైజేషన్ చేస్తున్న వారందరికీ ఎడిసిపి గుణ్ణం రామకృష్ణ మరియు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర నాయక్, మీటింగు పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడీసీపీ రామకృష్ణ మాట్లాడుతూరాత్రికి 10 గంటల లోపు పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని,డీజేల కు అనుమతులు లేవని అందువల్ల డీ జే లు పెట్టరాదు అని ఆయన అన్నారు,ప్రతి విగ్రహం వద్ద ఒక సెక్యూరిటీ గార్డ్ ని నియమించుకోవాలని,విగ్రహం నిమజ్జనం చేసే రోజు త్వరగా తీసి 10 గంటలకు అన్ని కార్యక్రమాలు ముగించుకోవాలని, విగ్రహం తీసే రోజు మద్యం సేవించి, గొడవలపడి, దాడులకు పాల్పడితే చట్టమైన చర్యలు తప్పవని, ఆర్ కె ఫంక్షన్ హాలులో నిర్వహించిన మీటింగ్లో ఏ డి సి పి రామకృష్ణ, సీఐ వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

# అశోక్ రాజుకు క్షత్రియుల అభినందనలు



### బిజెపి పటిష్టతకు కృషి వినాయక చవితి శు భాకాంక్షలు

**తిరుపతి/గరుడ ధాత్రి/ఆగస్టు 26** : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైన సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజెస్ వ్యవస్థాపకులు కొండూరు అశోక్ రాజును వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, అఖిల భారతీయ క్షత్రియ మహాసభ 1897 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రాజు కోనేటి రవిరాజు, స్థానిక క్షత్రియ నాయకులు రామచంద్రరాజు, కే యం రాజు తదితరులు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వినాయక చవితి వ్రతకల్పం పూజా విధాన పుస్తకాన్ని ఆవిష్కరించి ఉచితంగా పంపిణీ చేశారు. కొండూరు అశోక్ రాజు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి ఆ పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, ఇందుకు తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని క్షత్రియ సోదరులు పేర్కొన్నారు. అశోక్ రాజు మాట్లాడుతూ తన క్రమశిక్షణకు, తనలో ఉన్న హిందూ భావజాలాలను గుర్తించి కొత్తగా పార్టీలో చేరిన తనకు పెద్ద పదవిని అప్పగించి మరింత బాధ్యతను పెంచారన్నారు. యుగపురుషుడు, హ్యాట్రిక్ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో పార్టీ పటిష్టతకు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్, తన పదవికి కృషి చేసిన సీనియర్ బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను సన్మానించిన క్షత్రియ సోదరులకు అభినందనలతో వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపు..



**రాంపిచర్ల (ప్రభ ప్రతినిధి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు తయారీపై స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో దాదాపు 700 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వయంగా మట్టి వినాయకులను స్వచ్ఛంగా తయారు చేస్తూ తమ సృజనాత్మకతను చాటారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు,శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పోటీలో గెలుపొందిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి ప్రతిమలని పూజించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకథను, భక్తి భావాన్ని పెంచుతూ మట్టి వినాయక ప్రతిమలను తయారు పోటీలను నిర్వహించడం గొప్ప కార్యక్రమం అన్నారు. మునుముందు మరిన్ని కార్యక్రమాలు ఉత్సవ కమిటీ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు, గుండాల గోపీనాథ్ రెడ్డి, పృధ్వి, దీపక్, సి హెచ్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాశులను అక్షరాస్తులుగా మార్చడం మన బాధ్యత.

**వీలేరు నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ ప్రభా ప్రతినిధి 26బీ** కలికిరి మండలం ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం ఇంచార్జ్ ఎంపీడీవో మహమ్మద్ రియాజుద్దీన్ ,ఎంఈఓ లు కరీముల్లా, నాగార్జున, ఏపిఎం దేవసేన, సిడిపిఓ భారతి ,ఎం సి ఓ శంకర్ లా ఆధ్వర్యంలో అక్షర ఆంధ్ర ఉల్లాస్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2011 సెన్సస్ ప్రకారం 7,800 మంది నిరక్షరాశులు ఉన్నారని అనగా నూటికి 27 నిరక్షరాశులుగా ఉన్నారని అన్నారు, అంతేకాకుండా నేడు డిజిటల్ కంప్యూటర్స్ వాడుకులోకి వచ్చిన తర్వాత ఇటు విద్యావంతులుగా ఉన్న వారి సెల్ ఫోన్లు ఓటీపీల ద్వారా గాని చదువు లేని వారి సెల్ఫోన్లో ద్వారా ఓటిపిల ద్వారా గాని వారి బ్యాంకు అకౌంట్లో డబ్బులును సైబర్ నేరగాళ్లు కాజేయడం జరుగుతుందని అన్నారు, ఉదాహరణకు రాయచోటి మండలంలో ఒక ఉద్యోగి సెల్ఫోన్ ద్వారా ఓటిపిని తెలుసుకొని సుమారు 7 లక్షల రూపాయలు అతని అకౌంటు నుండి కా చేసినట్లు వారు తెలిపారు, అంతేకాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపు తున్నటువంటి ప్రజాభివృద్ధి పథకాలను తెలుసుకోవడానికి ఆ పథకాలను ఉపయోగించుకోవడానికి ప్రజలకు విద్య అనేది చాలా అవసరమని రాష్ట్ర ప్రభుత్వం తలచి ఈ నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చేదించడానికి ఈ అక్షర ఆంధ్ర ఉల్లాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయా సంబంధ శాఖల అధికారుల ద్వారా ఈ నిరాక్షలను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు సంకల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వీఏవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, క్లస్టర్ కోఆర్డినేటర్లు ,మండల కోఆర్డినేటర్లు , వెలుగు సీసీలు, పాల్గొన్నారు.




# కడపఎంపీ గారి ముందస్తు జన్మదిన వేడుకలు



**ఖాజీపేట ప్రభ ప్రతినిధి**మనందరి ప్రియతమ నాయకులు, గౌరవ కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వై.ఎస్.అవినాష్ రెడ్డి గారి ముందస్తు జన్మదిన వేడుకలనుకడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలం పుల్లూరు గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వై.ఎస్.అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ...గౌరవ కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వై.ఎస్.అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలలో భాగంగా,కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం, ఖాజీపేట మండలం, పుల్లూరు గ్రామం లో రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి కేక్ కటింగ్ చేసి అనంతరం ఆ గ్రామ ప్రజలకి మంచి రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది... గౌరవ కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వై.ఎస్.అవినాష్ రెడ్డి గారి ముందస్తు జన్మదిన వేడుకలలో భాగంగా,కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం, ఖాజీపేట మండలం, పుల్లూరు గ్రామం లో రాచమల్లు రవిశంకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామం లోని 300 మంది మహిళలకి చీరలు పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది....అంతే కాకుండా శ్రీ వై.ఎస్.అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు వాళ్ళ గ్రామం లో చేపట్టినందుకు వాళ్ళు చాలా సంతోషం వ్యక్తపరిచారు...ఈ కార్యక్రమాలకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది....

# పో లే రమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం.. సబ్ కలెక్టర్

**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి గ్రామశక్తి పోలేర మ్మ తల్లి జాతర సెప్టెంబర్ 10 11 తేదీలలో జరుగును జాతర ఏర్పాట్లపై ముందస్తుగా అధికారుల సమీక్ష సమావేశం ఎమ్మెల్యే కురు కొండ్ల రామకృష్ణ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా డి.ఎస్.పి గీతా కుమారి పురచైర్ పర్సన్ భానుప్రియ ఆధ్వర్యంలో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతంగా జాతర నిర్వహించాలని ఉచిత దర్శనముకు భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వీఐపీలు గ్యాలరీని జాగ్రత్తగా అధికారులు నిర్వహించాలని చీకటి పడక ముందే ముందుగా గురువారం పోలేరమ్మ ఊరేగింపు నిర్వహించాలని భక్తులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా బందోబస్తు చూడాలని కోరారు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లు ఈ సంవత్సరం జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని భక్తులకు వైద్య సేవలు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండేలా పారిశుధ్యం నిర్వహణ త్రాగునీరు వసతి విద్యుత్తు అసౌకర్యం లేకుండా సరఫరా పోలీస్ బందోబస్తు వంటివివరాలను గూర్చిఅన్ని శాఖల ఉన్నతాధికారులకు సూచనలు చేశారు డి.ఎస్.పి గీతా కుమారి మాట్లాడుతూ పోలీస్ బందోబస్తు వెయ్యి మంది పోలీసు సిబ్బంది జాతర బందోబస్తు నిర్వహిస్తున్నారనిమద్యం కంట్రోల్లో ఉంచే విధంగా నిఘ పెంచమని చెక్పోస్టులు నిర్వహిస్తున్నామని కంట్రోల్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు పోలేరమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు



కౌన్సిలర్ పూజారి లక్ష్మి మరియు మాజీ ఏఎంసీ చైర్మన్ పులుకొల్లు రాజేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పోలేరమ్మ జాతర కరపత్రమును విడుదల చేశారు

## స్విమ్స్ బి. ఎస్.సి. (నర్సింగ్), బి.పి.టి బి. ఎస్.సి. అల్లైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సులకు 2వ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహణ.




**తిరుపతి/ప్రభ న్యూస్/ ఆగస్టు26.**శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్ యూనివర్సిటీ), తిరుపతి నందు 2025 -26 వ విద్యా సంవత్సరానికి గాను బి. ఎస్.సి. (నర్సింగ్), బి.పి.టి బి. ఎస్.సి. అల్లైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సుల నందు ప్రవేశం కొరకు 2వ విడత వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఆగష్టు 28 నుండి 29 వ తేదీ వరకు స్విమ్స్ వెబ్సైట్ నందు పొందు పరచిన లింకు ద్వారా కోర్సుల ఎంపికను చేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు ద్వారా సమాచారం ఇవ్వబడుతుంది. 2వ విడత కౌన్సిలింగ్ కు ఖాళీ సీట్ల సంఖ్య, ఫీజు వివరములు, ఎంపిక విధానం, వెబ్ ఆప్షన్ లింక్ మరియు ఇతర వివరముల కొరకై స్విమ్స్ వెబ్సైటు: ను సందర్శించవలసిందిగా కోరడమైనది.

## పాఠశాలలకు మొక్కలు పంపిణీ చేసిన వైద్యులు రామాంజనేయులు



**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** పచ్చదనం పెంచేందుకు మొక్కలు ను పాఠశాలలకు అందించిన వెంకటగిరి కి చెందిన వైద్యులు ఆవుల రామాంజనేయులు మంగళవారం వెంకటగిరి పట్టణంలోని మనులాల పేట రూరల్ ప్రాంతం మన్నెగుంట పాఠశాలకి మొక్కలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ పచ్చదనం ఆహ్లాదకర వాతావరణ పాఠశాలలో నెలకొనేందుకు మొక్కలు పంపిణీ చేస్తున్నట్టుగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 కొండప్ప నాయుడు ఎంఈఓ 2 బాబయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నడిమి ఖండ్రికలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**జిల్లా ఇంచార్జ్ ఆగస్టు 26(ప్రభ ప్రతినిధి ):**అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం నడిమి ఖండ్రిక గ్రామం లోని రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రైతలకు వ్యవసాయ శాఖ అధికారులు పలు సూచనలు చేశారు. రశాయనక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని, భూసార పరీక్షను బట్టి ఎరువుల మోతాదు తెలుసుకొని తగిన మోతాదులో వాడాలని తెలిపారు. అజోతోబాక్టర్, రిజోబియం, అజస్పిరిలియం వాడాలాన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయాధికారి శివ నారాయణ, వాల్మ్ ఏ డి ఏ వాయల్పాడ్ నాగప్రసాద్ టెక్నీకల్ ఏ ఓ నవంత్, ఏ ఓ టి. రత్నమ్మ, ఏ ఈ ఓ నాగరాజు, వి ఏ ఏ వెంకట్ పాల్గొన్నారు. అదేవిధంగా ఎరువుల దుకాణాలు తనిఖీ చేయడం జరిగింది. ఎరువులురైతులకు అధిక ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని, నకిలీ ఎరువులు అమ్మిన, స్టాక్ బోర్డు లేకున్నా కఠిన చర్యలు తప్పవన్నారు. తరిగొండ రైతు సేవా కేంద్రములో యూరియా పంపిణీ చేశారు.

## నెల్లూర్ లో వర్షం.. వారి పరిస్థితి వర్ణనాతీతం

**నెల్లూరు (ప్రభప్రతినిధి)** నెల్లూరు నగరంలో మంగళవారం రాత్రి కురిసిన చిరుజల్లులు ప్రజలను, ప్రయాణికులను ఇబ్బంది పెట్టాయి. వినాయక చవితి పండుగ సందర్భంగా పూజా సామగ్రి కొనుగోలు చేసేవారు, విగ్రహాలు తీసుకెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పండుగ సమయం కావడంతో రోడ్లపై అమ్మకాలు జరుపుతున్న వ్యాపారుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వర్షం వల్ల సరుకులు నష్టపోతామనే భయం, ఎక్కువ దుకాణాలు ఉండటంతో వ్యాపారం సరిగా జరగడం లేదనే ఆందోళన వ్యాపారులను వెంటాడింది.

# ఎస్టీలకు న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు




**ప్రభ ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి పట్టణంలోని పరుశురామ కాలనీలో ఎస్టీలకు న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జి హేమ గాంధీ సిహెచ్ రాంబాబు ఎన్ అనుపమ న్యాయవాదుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా హేమాగాంధీ మాట్లాడుతూ బాల్యవివాహాలు నేరమని వాటి వల్ల చాలా దుష్పరిణామాలు జీవితాల్లో ఏర్పడతాయని తద్వారా చిన్నతనంలోనే గర్భం దాల్చడం ప్రసవం సమయంలో తల్లి లేదా బిడ్డ మరణించడం వంటి సంఘటనలు ఏర్పడుతున్నాయని కావున ఇటువంటి ఘటనలు జరగకుండా మీ జీవితాలు ఉన్నతమైన స్థాయికి ఎదగాలని అందుకు పిల్లలను చదివించాలని వారు ఉన్నత ఉద్యోగాలు సాధించి మీ కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకువస్తారని అవగాహన కల్పించారు మీ జీవితాలు బాగు చేసుకోవడం మీ చేతుల్లోనే ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో లోకదాలతో ఉద్యోగిని సునీత తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాల ఉత్తర్వుల మేరకు ఎస్టీలకు అవగాహన సదస్సు ఈ నెల చివరి వరకు నిర్వహిస్తున్నామని తెలియజేశారు

## కార్యకర్తల ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**కడప జిల్లా ఖాజీపేట** మండలం లోని వైసీపీ నాయకులు నాగసాని పల్లి సర్పంచ్ సుధాకర్ గత కొంత కాలంగా అనారోగ్యం గా ఉన్నారు వారిని వారి కుటుంబ ము లొ కలసి పరామర్శించడం జరిగింది, త వ్వారిపల్లి సర్పంచ్ అమర్ అనారోగ్యం కారణంగా ఉన్నారు వారిని కూడా వారి ఇంటి దగ్గర పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లి రఘురామిరెడి ... ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళి మోహన్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు ఎం రమణ తదితరులు వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు....

## భవానిపురం ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు



**విజయవాడ (ప్రభప్రతినిధి)**విఘ్నేశ్వరుడు అనుగ్రహం తో ఇంటింటా శుభాలు, విజయాలు కలగాలని, ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు నిండేలా దీవెనలు లభించాలని, విఘ్నేశ్వరుని పూజించడం ద్వారా అందరీ జీవితంలో కష్టాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయినీ ఆయన అన్నారు. వినాయక చవితి పర్వదినం ప్రజలకు ఆనందం నింపాలని, ప్రతి ఇంటిలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షిస్తు, భవానిపురం ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన సీఐ ఉమామహేశ్వరరావు.

ప్రభ



# ఎన్.యం.యం.ఎస్ హాజరులో 100 పారదర్శకత పాటించాలి -డ్వామా పథక సంచాలకులు-సి.వి. శ్రీనివాస ప్రసాద్...

**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** పెళ్లకూరు మండలంలోని జీలపాటూరు పంచాయతీ లో జరుగుతున్న వరవ కాలువ పనులను పథక సంచాలకులు పరిశీలించి, ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి 3గురు శ్రామికులు గడ్డపార పని,3గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, 4గురు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ తెలియజేసారు. పని చేస్తూన్న శ్రామికులు నష్టపోకుండా, వారి శ్రమను దోచుకోకుండా ఎన్.యం.యం.ఎస్ హాజరులో 100 పారదర్శకత పాటించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రతీ రోజూ గ్రామ స్థాయిలో పని చేస్తున్న శ్రామికుల ఫొటోస్ ని మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పథక సంచాలకుల డ్వామా వారు ఉపాధి హామీ సిబ్బందికి తెలియజేసినారు. ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులంలను సద్వినియోగం చేసుకోండిఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులంలను పశువులు ఉన్న రైతులు వెటర్నరీ డిపార్ట్మెంట్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హతలను పరిశీలించి వెటర్నరీ డిపార్ట్మెంట్ వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి మినీ గోకులంల శాంక్షన్ కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుంది, శాంక్షన్ వచ్చిన పిదప గోకులంలో నిర్మించుకొని లబ్ధి పొందవచ్చు అని పథక సంచాలకుల డ్వామా వారు తెలియజేశారు, అదేవిధంగా ఫాడర్, పశుగ్రాస పెంపకమును కూడా ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్ తీసుకొని లబ్ధి పొందవచ్చు అని పథక సంచాలకుల డ్వామా వారు తెలియజేశారు.రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి,సీతాఫలం,దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు,



సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో అధనపు కార్యక్రమాధికారులు డి. చంద్రశేఖర్ రాజు,ఎపిడి ప్రేమ కుమార్ గారు జూనియర్ ఇంజనీర్ శ్రీ బాలాజి రావ్,టెక్నికల్ అసిస్టెంట్ సోము, నాగరాజు,అరుణ, క్షేత్రసహాయకులు ఆనందయ్య,సుబ్రహ్మణ్యం,రత్నయ్య,విజయ్, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు

# చిన్న తోట రాయదొరువు, గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కూటమి నాయకులు



**ప్రభ వాకాడు ప్రతినిధి** వాకాడు మండలంలోని తీర ప్రాంతాల్లోని పూడి రాయదొరువు, పంచాయతీలోని చిన్న తోట డీలర్ షాప్ సంబంధించిన నవ పేట , మాధవపురం, పూడికప్పు, తామకట్ట గ్రామాల్లో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డుల కార్యక్రమాన్ని కూటమి నాయకులు చేతుల మీదు గా ప్రజలకు అందజేశారు ఈ కార్యక్రమం రెవిన్యూ వీఆర్వో మల్లాపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు బిజెపి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాలవల్లి ప్రసాద్, ఏఎంసి డైరెక్ట్ వై రాజగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ పైడి మీరు ఆలు రెడ్డి తెలుగుదేశం నాయకులు సింహాద్రి చంగ రెడ్డి, నాటారి చంద్రారెడ్డి మరియు గ్రామ డీలర్ గోవిందమ్మ ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వెంకటగిరి ఏ.యం.సి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన...విశ్వనాథం.






**ప్రభ న్యూస్ - ఆర్.సి ఇంచార్జి వెంకటగిరి.** తిరుపతి జిల్లా, వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏ.యం.సి) చైర్మన్ గా పునుగోటి విశ్వనాథ (మురగ) ఈరోజు ఎ.యం.సి. కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ విశ్వనాథంతో పాటూ. వైస్ చైర్మన్ కూని సూరి, ఏ.యం.సి డైరెక్టర్లు తుళ్లూరు ప్రసాద్, రాపూరు శ్రీనివాసులు, వెలుగులేటి వెంకటేశ్వర్లు, సగ్గం మల్లీశ్వరి, చింతమాను వెంకటపతి, ఆరికట్ల శ్రీరాములు నాయుడు, దందోలు పెంచలరెడ్డి, రంగినేని కోటేశ్వరరావు, నీలకంఠం మురళి, చిట్టెపు వెంకటచలపతి, నలజం సుబ్రహ్మణ్యం, అడుసూరు సుబ్బరాయులు, కోన రవిశంకర్ బాధ్యతలు చేపట్టారు

# మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే వాడండి... జే.వి.వి.అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్.

**ప్రభ ప్రతినిధి –గూడూర్ రూరల్.** తిరుపతి జిల్లా గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ నాడు ప్రజలందరూ మట్టి వినాయక ప్రతిమలనే వాడండి అను గోడపత్రికలను విడుదల చేయటం జరిగింది.. జే.వి.వి.అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కెమికల్స్ కలిపిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినందువలన నీరు కలుషితం అవటమే కాకుండా నీటిలోని జీవరాశులు కూడా చనిపోయే ప్రమాదం ఉంది, అంతేకాకుండా మనం భక్తిశ్రద్ధలతో పూజించిన వినాయక ప్రతిమలు కాలుష్యానికి కారణం కాకూడదు కాబట్టి మట్టి వినాయక విగ్రహాలను వాడాలని కోరారు. మన ఇళ్లలో వినాయక చవితి జరుపుకున్న తర్వాత ఆ మట్టి వినాయక విగ్రహాన్ని మన ఇంట్లో ఉన్నటువంటి పూల కుండీలోనే నిమజ్జనం చేసుకోవచ్చు ఆ విధంగా ఆలోచించమని ప్రజలను కోరుతున్నాము. మనము నీటిని గాని జీవరాశులను కానీ పాడు చేసే అర్హత మనకి లేదు ఆ కలుషితమైన నీటిని తాగినందువలన ప్రజలు కూడా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ కూడా మట్టి వినాయక విగ్రహాలనే వాడమని జన విజ్ఞాన వేదిక ద్వారా మిమ్మల్ని కోరుచున్నామని తెలిపారు... ఈ కార్యక్రమములో వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, సుబ్బారావు, అరుణ్ కుమార్, మస్తాన్, సుమన్ రెడ్డి, ఇబ్రహీం,



రజినీకాంత్, శ్రీనివాసచారి, పసల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# చందనాలంకారంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇన్చార్జ్** :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి మంగళవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పలు రకాల పుష్పాలతో స్వామి వారిని చందనాలంకారం చేసి విశేష హారతులు ఇచ్చారు.

# శ్రీకాళహస్తిలో ఎరువు దుకాణాల తనిఖీ




**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇన్చార్జ్** :శ్రీకాళహస్తిలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు, టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నిల్వ ఉన్న యూరియా, దుకాణా లైసెన్సును పరిశీలించారు. రైతులకు వారు సాగు చేసిన పంట విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకొని ఎరువులు అమ్మకాలు చేపట్టాలని దుకాణదారులకు సూచించారు. ఆధార్ కార్డు ద్వారా ఆన్లైన్ పద్ధతిలోనే విక్రయించాలని తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక స్వామి మట్టి విగ్రహాలను పూజిద్దాం




**శ్రీ కాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్** :చిందేపల్లి ఎస్టీ కాలనీలో యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా యువ నేస్తం అసోసియేషన్ తరపున ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు .యువ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం పరిరక్షించుకుంటే అది మనల్ని రక్షిస్తుందని, కాలుష్య రహిత మట్టి వినాయకుని రంగులతో కూడిన వినాయక స్వామి విగ్రహాల వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు నీటి కాలుష్యం కూడా జరుగుతోందని కాబట్టి అందరూ వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే ప్రతిష్టించి, భక్తిశ్రద్ధలతో పూజించి, నిమజ్జన కార్యక్రమం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మండల కోఆర్డినేటర్ అరుణ,వాలంట్రీలు మౌనిక, తదితరులు పాల్గొన్నారు

# అబాక గ్రామంలో క్యూఆర్ కోడ్ గల రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణి



**ప్రభ సూళ్లూరుపేట ప్రతినిధి**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం అబాక గ్రామంలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన నూతన రేషన్ స్మార్ట్ కార్డులను మంగళవారం లబ్ధిదారులకు ఎంపీటీసీ దెయ్యాల పద్మమ్మ, సర్పంచ్ తుమ్మ రంజిత్, డీలర్ దెయ్యాల చాందిని,చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్డుల్లో క్యూఆర్ కోడ్, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి యజమాని ఫోటో మాత్రమే ఉంటాయి. రాజకీయ నాయకుల చిత్రాలు లేకుండా రూపొందించిన వీటిని ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్ధన్, నక్క హరిబాబు, మునిరాజ , ఏలిమెటి కృష్ణయ్య సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ దెయ్యాల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి ఎన్నికైన భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి



**చిట్టమూరు ప్రభ ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎన్నికైన సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సమర్థ నాయకుడని భాజపా చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి,పలువురు నాయకులు తెలిపారు.మంగళవారం నాయుడుపేట లోని పార్టీ కార్యాలయంలో సన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు,శాలువాలతో సన్మానించి, సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.నాయకులు ముద్దురెడ్డి వెంకటసుబ్బారెడ్డి,సుంకర రమణయ్య, పేట నరేష్ రెడ్డి,అంజూరు అంకయ్య, దువ్వూరు శ్రీ వర్ధన్ రెడ్డి, తదితరులు సన్నారెడ్డిని సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# పిండి పాలెం లో స్మార్ట్ కార్డుల పంపిణీ చేసిన రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలెంబెట్టి బుజ్జయ్య




**ప్రభ సూళ్లూరుపేట ప్రతినిధి**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం పిండిపాలెం లో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన నూతన రేషన్ స్మార్ట్ కార్డులను మంగళవారం లబ్ధిదారులకు రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలెంబెట్టి బుజ్జయ్య, వీఆర్వో అజిత, డీలర్ జయరామయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్డుల్లో క్యూఆర్ కోడ్, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి యజమాని ఫోటో మాత్రమే ఉంటాయి. రాజకీయ నాయకుల చిత్రాలు లేకుండా రూపొందించిన వీటిని ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది.

Printed published & owned by R.VINAY D.NO 1_4/4_20 kamakotinagar Vijayawada. Krishna dist ANDHRAPEDESH. Printed at Arunodaya note bookmanufacturees P Ltd. H no 33..5..8.papaiah streetseetharamapuram Vijayawada 520002 Krishna district.ANDHRAPRADESH. Editor : R. Vinay. Executive Editor : Valipi Srinivasulu.Cell no; 9494181170 Title Code : APTEL/16168 RNI NO. 2022/83523

# ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం ఆధ్వర్యంలో సెమినార్..!!





## గాంధీనగర్ చాంబర్ ఆఫ్ మర్చంట్స్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు ఎడిటర్స్ అభిప్రాయాలు

**విజయవాడ (ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి పత్రికల ఎడిటర్స్ అండ్ పబ్లిషర్స్ విజయవాడ గాంధీనగర్ చాంబర్ ఆఫ్ మర్చంట్స్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని , పలువురు ఎడిటర్స్ వారి యొక్క అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి ఎడిటర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పత్రిక ఎడిటర్లందరూ కలిసి ఐకమత్యం కలిగి మన హక్కుల కోసం మనం పోరాడుదామని, ఎంప్యానల్మెంట్ కోసం కూడా ఆలోచించి ప్రతి ఒక్కరు దానికోసం ముందడుగు వేద్దామని, కొంతకాలం పోతే పత్రిక మనుగడ కూడా ఏమీ ఉండదని, ప్రభుత్వం సర్క్యులేషన్ ఎక్కువ చూపించమని అడుగుతుందని.. దీనివల్ల జీఎస్టీ ప్రాబ్లం వచ్చి మన ఆస్తులు కూడా అమ్ముకోవాల్సి వస్తుందని ప్రతి ఒక్కరు ఆలోచించి ఎంప్యానల్మెంట్ కోసం పునరాలోచించాలని రామ్మోహన్ రెడ్డి సూచించారు.కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుల సంఘం అధ్యక్షుడు కోస్తాప్రభ ఎడిటర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ..మన హక్కు అక్రిడేషన్, ఎడిటర్లు అంతా ఐక్యమత్యం కలిగి ఉండాలని, ఎంప్యానెల్మెంట్ తో సంబంధం లేకుండా సరిపడా అక్రిడేషన్ ఇవ్వాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేట్ అక్రిడేషన్స్ హెడ్ క్వార్టర్ లో టూ ప్లస్ టు ఇవ్వాలని, మన యొక్క డిమాండ్లను సబ్ కమిటీకి కూడా సమర్పించి జీవో సవరించే వరకు పోరాడదాం అని దీని కొరకు ప్రతి ఒక్కరు మద్దతు కావాలని ప్రసాద్ బాబు కోరారు.తదనంతరం రాష్ట్ర సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జేడీ కిరణ్ కుమార్ ను కలిసి జర్నలిస్టుల యొక్క డిమాండ్లను పరిష్కరించమని వినతి పత్రం ఇవ్వగా .. సానుకూలంగా స్పందించి, కచ్చితంగా మీ సమస్యలను పరిష్కరిస్తామని, అధికారులు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# వినాయక పందిళ్ళ ఆర్గనైజేషన్ వారికి ఏసిపి దుర్గారావు సూచనలు






## నగరాల కళ్యాణ మండపం లో నిర్వహించిన కార్యక్రమంలోఏసిపి దుర్గారావు కొత్తపేట సీఐ కొండలరావు

**విజయవాడ (ప్రభప్రతినిధి)**విజయవాడ పశ్చిమ డివిజన్ ఏసిపి దుర్గారావు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చిట్టినగర్ లో ఉన్న నగరాల కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో వినాయక చవితి ఆర్గనైజేషన్ వారికి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ దుర్గారావు మాట్లాడుతూ, ముందుగా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం, పండుగ కార్యక్రమాలు సాఫీగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారని.పందిళ్ళు / మండపాలు ఏర్పాటు విషయంలో – కనీసం ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి. ప్రైవేట్ స్థలం అయితే యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలం అయితే మున్సిపాలిటీ/పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. రాత్రి పగలు 24ఐ7 కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి ఆయన అన్నారు.భద్రతా చర్యలు %-% ఫైర్, మున్సిపల్, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలి. మండపాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఇసుక, నీళ్ళు వంటివి సిద్ధంగా ఉంచాలి,రాత్రి సమయాల్లో పందిళ్ళ వద్ద ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కాపలా ఉండాలి. విగ్రహ నిమజ్జనం %-% విగ్రహాల ఎత్తు, బరువు, నిమజ్జనం తేదీ, సమయం, వాహన వివరాలను ముందుగానే పోలీస్ వారికి తెలియజేయాలి. వాహనాలు సరిగా ఉన్నాయా లేదో చూసి లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే నియమించాలి. మద్యం సేవించిన వారు లేదా మైనర్లను వాహనంలో అనుమతించరాదు.శబ్ద కాలుష్యం – లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వాడరాదు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండా ముందుగా పోలీస్ వారికి మార్గం తెలియజేయాలి,అవసరమైతే రూట్ ను మార్చుకోవాలి ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు కమిటీ సభ్యులు సహకరించాలి.మండపాల వద్ద మరియు ఊరేగింపు సమయంలో అసభ్య నృత్యాలు, డీజేలు, మత్తు పదార్థాల వాడకం అనుమతించబడదనీ ఏసిపి దుర్గారావు ఈ సందర్భంగా తెలిపారు.కొత్తపేట సీఐ కొండలరావు మాట్లాడుతూ11వ రోజుతో ఎట్టి పరిస్థితులలో నిమజ్జనాలు పూర్తి చెయ్యాలని. మండపాలు వల్ల చుట్టుపక్కల వాళ్ళు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి మండపం దగ్గర ఉండే ఇతర మతస్తుల ప్రార్థనా సమయంలో వారికి ఆటంకం కలిగించరాదనీ సిఐ సూచించారు. దేవుడికి విలువైన బంగారు, వెండి వస్తువులు అలంకరించరాదు,ఒకవేళ అలంకరిస్తే పూజ అనంతరం తీసి ఇంట్లో భద్రపరుచుకోవాలి రాత్రిపూట హుండీ,ఇతర ముఖ్య ఆభరణాలు మండపంలో ఉండరాదనీ.మండపంలో నిఘా ఉండేట్లు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా మండపం వద్ద ఇటువంటి దొంగతనాలు జరగకుండా నివారించవచ్చు.పై విషయాలన్నిటికి కమిటీ సభ్యులదే బాధ్యత ఇందులో ఏది రూల్ ప్రకారం జరగకపోయినా, అక్కడ గొడవపడిన వాళ్లతో పాటు కమిటీ సభ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని, అందరూ పోలీస్ నియమాలు పాటించి వినాయక చవితి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అంటూ సీఐ కొండలరావు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ కు మానవ హక్కుల కమిషన్ నోటీసులు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ జారి,239 జీవో ఉల్లంఘన పై జిల్లా కలెక్టర్,సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారికి నోటీసులు జారీ చేసిన మానవ హక్కుల కమిషన్

## జిల్లా కలెక్టర్,కమిషనర్ కు పూర్తి ఆధారాలతో ఉన్నతా అధికారులకు ఫిర్యాదు చేస్తే,ఫిర్యాదు దారులే ఎంక్వయిరీ చేసి ఆధారాలు ఇవ్వాలని గతంలో మెమో (ఎంఈఎంఓ)ఇచ్చిన అధికారుల దుస్థితి.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/ఆగస్టు26 (ప్రభ):** రౌడీ షీటర్స్,నల్ల బెల్లం, బియ్యం,ఇసుక దందా,రేషన్ షాప్ డీలర్లకు,మటన్,చికెన్, కళ్ళ అద్దాల షాప్,మెడికల్ షాప్,హాస్పిటల్ ల్యాబ్,టీవీ మెకానిక్,ప్రైవేట్ ఫైనాన్స్, ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్లకు, ఫోక్సో,మర్డర్ కేసుల్లో నిందితులుగా,ఒక సంస్థలో పనిచేస్తూ మరొక సంస్థ అక్రిడేషన్ కార్డు పొందిన, అసలు మీడియాకు సంబంధం లేని మహిళలకు,ఉద్యోగులకు కోర్టు కేసులు ఉన్నవారికి 239 జీవో ప్రకారం ఉల్లంఘించారని ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీ మీటింగ్,జిల్లా మీడియా కమిటి చైర్మన్ జిల్లాకలెక్టర్ ఎందుకు నిర్వహించడం లేదని ఒకవేళ నిర్వహిస్తే తమ తప్పుల తడక నిర్వహాకం బయటపడుతుం దోనని గత సంవత్సర పై కాలం నుండి కనీసం ఒక్క అక్రిడేషన్ కార్డు రిప్లైస్ మెంట్ కు కూడా నోచుకోని బాగ్యులెందరో, మహబూబాబాద్ జిల్లా జర్నలిస్టుల సమస్యల గోడు జిల్లా కలెక్టర్ కు జర్నలిస్టుల సమస్యలు అంటేనే పరిష్కరించ కుండా చూస్తా చేస్తానని ఇంతకాలం గడపడం తో విసుగు చెందిన జర్నలిస్ట లు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా కానీ ఈ జిల్లా కలెక్టర్ కి తన అలసత్వం ధోరణితో ఉన్నత స్థాయి కమిషనర్లు ఫోన్ చేసిన ఉన్నతాధికారులతో ఒక నిమిషం పాటు ఫోన్ మాట్లాడే సమయం కూడా తీరిక లేకుం డా పోయిందంటే ప్రజలకు ఎంత బాగా సేవలందిస్తున్నారో ఈ కలెక్టర్ గురించి మీరే తెలుసుకోవచ్చు.ఫోక్సో,మర్డర్, రౌడీ షీటర్,వివిధ ఇతర కేసులో నిందితులుగా ఉన్న వారికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేశారని కలెక్టర్ కు, సమాజానికీ మూల స్తంభం అయిన ఫోర్డ్ ఎస్టేట్ కానీ అందుకు ఇలా అధికారుల ప్రోత్సాహమే నిదర్శనం.ఎందు కంటే గత సంవత్సరం పై కాలం గడుస్తున్న పూర్తి (ఎఫ్ ఐఆర్) ఆధారాలతో గ్రీవెన్స్/ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమే, జిల్లాలో ఏదైనా ఎవరైనా సమస్యతో వచ్చి ప్రజావాణి/గ్రీవెన్స్ లో దరఖాస్తు ఇస్తే ఇంటి కుటుంబ యజమానిలా మన జిల్లా కలెక్టర్ కి మన ఆర్జీ సమర్పిస్తాం కానీ జిల్లా కలెక్టర్ అర్జీ స్వీకరించిన అనంతరం సంబంధిత శాఖకు ఎండాస్ చేసి తగు విచారణ జరిపి ఒకవారం (7)రోజులు లేదా పదిహేను (15 రోజులలో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేస్తారు,కానీ అందుకు భిన్నంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కేవలం ఆ సంబంధిత శాఖకు ఎండాస్ చేసి పంపడంతో అధికారులకు ఆ దరఖాస్తునుసంబంధిత శాఖ అధికారులు అసలు ఏమి పరిశీలించాలో లేదా పక్కకు పెట్టాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్న పరిస్థితి.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం 239జీవో ప్రకారం పేజి నెంబర్ నాలుగు(4)లో నిబంధనలో (హెచ్) ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు కలెక్టర్,239 జి.ఓ ప్రకారం పేజి నెంబర్ నాలుగు(4) లోని (ఎఫ్) ప్రకారం ఒక మీడియా సంస్థ ఏదైనా సరే తమ సంస్థ నుంచి పలానా ఆమె లేదా అతను మా సంస్థలలో పని చేయడం లేదని అక్రిడేషన్ కార్డ్ రద్దు చేయమని లేఖలు సమర్పించినప్పుడు సదరు వ్యక్తి పదిహేను(15 రోజులలో సమర్పించాలి.లేదంటే ఒకవేళ మూడు (3) నెలల వరకు సరెండర్ చేయక పోతే తర్వాత 2 సంవత్సరాల కాలానికి సంబంధిత వ్యక్తి ఏ ఇతర మీడియా సంస్థల నుండి దరఖాస్తు చేసుకున్న ఆయా సంస్థల సంబంధంతో పని లేకుండా ఆ వ్యక్తికి అనుమతించకూడదు.అనే నిబంధన ఉన్నది.కానీ ఇప్పటికే పలు సంస్థలు వారి వారి సంస్థలలో పనిచేయని వారి వివరాలు సమాచార పౌర సమాచార సంబంధాల శాఖ అధికారికి సమర్పించిన సంబంధిత కమిటీ సభ్యులు మీడియాలో పనిచేసే వారి వద్ద నుండి కొంత మొత్తంలో నగదు తీసుకొని అక్రమంగా అలాంటి వారికి స్టిక్కర్లు సరఫరా చేసిన సంఘటనలు కోకొల్లలు,వీరు కార్డు రద్దును ఆపడం అటుంచి కార్డు కాలం తిరిగి పొడిగిస్తున్నారని,అసలు మీడియా ప్రొఫెషన్ తోసంబంధం లేకుండా ఇతర వృత్తుల్లో ఉన్నవారికి అక్రిడేషన్ కార్డులు ఎలా మంజూరు చేశారని, మహబూబాబాద్ జిల్లాలో కలెక్టర్ గా విధులలో చేరిన నాటి నుంచి నేటి వరకు జర్నలిస్టులకు సంబంధించి అందించిన సమస్య/ ఫిర్యాదులలో ఒక్క ఫిర్యాదు అయిన పరిశీలించి,చర్యలు తీసుకున్నా దాఖలాలు లేకపోవడంతో కొంతమంది జర్నలిస్టులు మనిషి మానవ హక్కులను కాపాడు కొనుట లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్,సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారులపై గత సంవత్సర పై కాలంగా 239 జీవో ను ఉల్లంఘించిన అధికారులపై తగు చర్యలు తీసుకొని ధన,వ్యయ,ప్రయాసలకోర్చి, మానసిక శోభన అనుభవించి న కొంతమంది జర్నలిస్టులు మనిషికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం కూడా కట్టించాలంటూ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులైనా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారికి నోటీసులు జారీ చేసినారు.

# అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రభ ప్రతినిధి:**అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ ప్రజలకు,తెలుగుదేశంపార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు,మిత్రులకు,బంధువులకు,పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. రాయచోటి నియోజకవర్గ ప్రజలందరికీ గణనాథుడు అన్నివేళలా దీవిస్తూ మీరు ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని ఆ మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు

# మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం: కలెక్టర్



**రాయచోటి ప్రభ ప్రతినిధి:** మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాంబిపర్యావరణ పరిరక్షణకు చేయూతను ఇద్దాం'అని కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, రాయచోటి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. సహజ రంగులతో తయారుచేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.


# బాలు నాయక్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేసిన భూక్యా బాలు నాయక్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/ఆగస్టు26 (ప్రభ):**బాలునాయక్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రొఫెషనల్ మల్టీ పర్పస్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్, మహాత్మాగాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత,డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, మదర్ థెరిస్సా మెమోరియల్ శాంతి అవార్డు గ్రహిత, మహాత్మ జ్యోతిరావు పూలె నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత,లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత,తెలంగాణ రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత,నేషనల్ యూనిటీ అవార్డు గ్రహీత ప్రముఖ సామజిక వేత్త,అందరివాడు, భూక్య బాలు నాయక్ మాట్లాడుతూ.మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో వంద మంది నిరుపేదలకు అనాధలకు,యాచాకులకు, వితంతువులకు,వృద్ధులకు, వికలాంగులకు ఆహారం మరియు పండ్లు పంపిణీ చేశారు.ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,స్థానిక ఏం.యల్.ఏ. డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎంపి పోరిక బలరాం నాయక్ మరియు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను అక్కున చేర్చుకోవాలని అన్నారు.వీరి కొరకు ప్రభుత్వం ఒకపునరావాస కేంద్రాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి వారికి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట సభ్యులు భూక్యా స్వర్ణలత,డి.శ్రీనివాస్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## వైఎస్ఆర్సిపి యువ నాయకుడు బుక్కపట్నం విష్ణువర్ధన్



**రాయచోటి ప్రభ ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా ప్రజలకు వైయస్సార్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు, బంధువులకు. పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు బుక్కపట్నం విష్ణువర్ధన్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కురవి మండలం,ఎంపీ, యూపీఎస్ సూధనపల్లిలో (ఎకో ఫ్రెండ్లీ గణపతి)మట్టి వినాయకుల తయారీ.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కురవి) ఆగస్టు26 (ప్రభ):** కురవి మండలం సూధనపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో ముందుగా(ఎకో ఫ్రెండ్లీ గణపతి)మట్టి వినాయకులను విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి తయారుచేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాల వల్ల నీటీ కాలుష్యం పెరుగుతోంది. అందుకే మట్టివినాయకులను మాత్రమే ప్రతిష్టించి నిమర్జనం చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు చిన్నం.ప్రదీప్ కుమార్, ఎండి.అంజాద్ పాషా,జి. బాలరాజు,బి.సరోజ,వి.శుభ, కే.సారంగం,ప్రగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## యాకసిరి లో నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



**చిట్టమూరు ప్రభ ప్రతినిధి** తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం యాకసిరి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులిఆదేశాల మేరకు ప్రజానాయకులు గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు పాశిం సునిల్ కుమార్ సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో యాకసిరి తిప్ప భూపాతేశ్వరస్వామి చైర్మన్ అబ్బాయినాయుడు, యాకసిరి పాటిమిట్ట నాగరేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ లిహరికృష్ణా రెడ్డి తో కలసి లిరేషన్ స్మార్ట్ కార్డులు మాజీ జడ్పీటీసీ, మండల ప్రధానకార్యదర్శి గుంపర్ల చిన్నరావు అందజేశారు. చిన్నరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల నిర్ణయంతో ఒక కొత్త ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ అవసరమైన నిత్యావసర సరుకులను మరింత సులువుతరంగా వేగవంతం చేసేందుకు క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డును జారీ చేసిందని తద్వారా ప్రజ సంక్షేమ పథకాలు, నిత్యవసర సరుకులు ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా నిర్వహణ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బాను వెల్ఫేర్ అసిస్టెంట్ జి శిఖామణిటీడీపీ సీనియర్ నాయకులు ఎం వెంకటయ్యలి టీడీపీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



**శ్రీకాళహస్తి , టౌన్ ప్రభ ప్రతినిధి**తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ని శ్రీకాళహస్తి,తిరుపతి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం ఏమనగా..! హిందువుల తొలి పండగ అయిన పిల్లారి చవితిగా పిలిచే వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో శ్రీ వినాయక స్వామి వారిని పూజించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నాం.

## గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తురాజా

### విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అందరికీ తోడుగా ఉండాలి



**చిట్టమూరు ప్రభ ప్రతినిధి :**ఆరూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తురాజా వినాయక చవితి శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు తెలిపారు. ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి, విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గ్రామంలోని ప్రతి కుటుంబం, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. మట్టి గణపతిని పూజించి వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని వారు కోరుకున్నారు అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు..

## వినాయకుని విగ్రహం కై వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు




**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** పెళ్లకూరు మండల పరిధిలోని 71 వ జాతీయ రహదారి చంబడి పాలెం గ్రామం వద్ద స్కూటర్లో వెళుతూ ప్రమాదానికి గురై రక్త గాయాల పాలయ్యారు. వివరాల మేరకు పెళ్లకూరు మండలంలోని ఇసుక తాగేలు గ్రామానికి చెందిన 1) వంశీ 2) చక్రి ఇరువురు వినాయకుని విగ్రహం కై నాయుడుపేటకు ద్విచక్ర వాహనంలో వెళుతున్న సమయంలో మంగళవారం రాత్రి 9-16 నిమిషాలకు రోడ్డు సమీపంలో ఉన్న స్తంభాల నుండి కొట్టి తీవ్ర రక్త గాయాలకు గురయ్యారు. ఈ ప్రమాదం సంఘటనపై స్పందించిన హైవే మొబైల్ డ్యూటీలో ఉన్న హోంగార్డ్ మైకేల్ గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంటనే నాయుడుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై పెళ్లకూరు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆనందంగా రేపటి దినం వినాయక చవితి పండుగను ఆనందంగా జరుపుకుంటాం అనుకున్న వీరు ప్రమాదానికి గురి కావడం ఆ కుటుంబీకులకు అశాంతిని మిగిల్చింది. ఈ వార్త విన్న ఆ గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.


## లైంగిక పునరాత్పత్తి ఆరోగ్యం గురించి వివరించిన సిడిపిఓ జ్యోతి కిరణ్మయి



**సూళ్లూరుపేట ప్రభ ప్రతినిధి** సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారిసత్రం మండలంలోని అల్లంపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లింగం పాడు అంగన్వాడి కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సెక్టార్ మీటింగ్ నందు సిడిపిఓ జ్యోతి కిరణ్ మాట్లాడుతూ నేటి రోజుల్లో పునరుత్పత్తి ఆరోగ్య గురించి అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శశిమాంబ అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.

### శాసనసభ్యురాలు నెలవల విజయ శ్రీ



**ప్రభ సూళ్లూరుపేట ప్రతినిధి** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సూళ్లూరుపేట నియోజకవర్గం లోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలి. మట్టి గణపతిని పూజించి వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలి.సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సూళ్లూరుపేట నియోజకవర్గం లొ ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. మట్టి గణపతిని పూజించి వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని వారు పిలుపు నిచ్చారు.అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు..

## ఉదయగిరి జిల్లా చేయాలని వినతిపత్రం



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరిని జిల్లాగా చేయాలని కోరుతూ మంగళవారం సీతారాంపురం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో తహసిల్దార్ ఫజిహాకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని సబ్ కమిటీ కి పంపాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు జిల్లాల సరిహద్దుల్లో ఉండి నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతూ పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణకు గురైందన్నారు. ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి పదంలో నడపాలంటే 21మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లా చేయాలని గత ఆరు సంవత్సరాలుగా ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు జరుగుతూ ఉన్నాయి. ఎన్నో విజ్ఞాపనలు పాలకులకు అందజేయడం జరిగింది .ఇటీవల కాలంలో సాధన కమిటీ పిలుపుమేరకు ఈ ప్రాంతంలో ఉన్న రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సేవా సంస్థలు స్పందించి ఉదయగిరిని జిల్లా చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతంలో ఉండే ప్రజల జీవితాలు బాగుపడతాయని ఈ ప్రాంతంలో వలసలు ఆగుతాయని భావించి మంత్రివర్గ ఉప సంఘానికి వినతి పత్రాలను పంపాలని కోరినట్లు వారు తెలిపారు.


## వినాయక చవితికి సర్వం సిద్ధం



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి మండలంలో బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకునేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేసుకున్నారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలో వీధికి ఒకటి రెండు చొప్పున విగ్రహాలు ఏర్పాటుకు మండపాలను సిద్ధం చేసి వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో తరలించారు. పూజా సామాగ్రిని కొనుగోలు చేసి యువకులు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ప్రతిమలను తీసుకువెళ్లారు. వినాయక చవితి పండుగ వేడుకల్లో యువత బిజీ బిజీగా ఉన్నారు.

## అన్నదాతలకు ఆగని కన్నీళ్లు

**తోటపల్లి గూడూరు ప్రభ రిపోర్టర్** తోటపల్లి గూడూరు గ్రామ రైతుల గోడు చెప్పనలవి కాని విధంగా ఉంది. ఏ రైతును కదిలించినా కన్నీళ్ల పర్యతం తప్ప ఏమి చెప్పుకోలేక విలపిస్తున్నారు. రైతుల కథనం మేరకు తోటపల్లి గూడూరు మండలం కోవెలపాలెం గ్రామానికి చెందిన దండు వెంకటేష్ కుమార్ సన్నాఫ్ దండు వెంకటసుబ్బయ్య అనే వడ్ల దళారికి తోటపల్లి గూడూరు గ్రామ రైతులు 26 మంది కలిసి వేయిపుట్ల వడ్లను అమ్మారు. అందుకుగాను సదరు వడ్ల వ్యాపారి 86 లక్షల రూపాయలు రైతులకు బాకీ పడ్డాడు. వాస్తవంగా రైతులకు డబ్బులు చెల్లించి వడ్లను తీసుకుపోవాలి కానీ వెంకటేష్ కుమార్ నమ్మకంతో నీకు నేను డబ్బులు చెల్లించేస్తాను నన్ను నమ్మండి అని చెప్పి వడ్లను తోలుకు పోయాడు .ఇంతకు మునుపు కూడా అతనికి వడ్లు అమ్మేవారు ఆ నమ్మకంతోనే రైతులు మిన్నకుండిపోయారు. వారి యొక్క నమ్మకాన్ని సొమ్ము చేసుకున్న సదరు దళారి వెంకటేష్ డబ్బులు ఇంతవరకు చెల్లించలేదు. రేపు మాపు అంటూ కాలం వెలదీస్తున్నాడు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఫైనాన్షియల్ దగ్గర రుణాలు తీసుకొని పొలాలపై పెట్టుబడులుగా పెట్టిన రైతులు వారి నుంచి వచ్చిన ఒత్తిడులు తట్టుకోలేక ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. వెంకటేష్ కుమార్ ను పిలిపించిన గ్రామస్తులు రైతులు సమస్య పరిష్కరించమని కోరారు అప్పుడు తన భార్య యొక్క ఆస్తిని రైతులకు తనఖాగా పెట్టి డబ్బులు చెల్లించు విధానం అగ్రిమెంట్ల ద్వారా పెద్దల సమక్షంలో రాసి ఇచ్చాడు. అనంతరం మళ్లీ పాతపాటే ఇదే విధంగా రెండు మూడుసార్లు జరిగిన అనంతరం పోలీస్ స్టేషన్లచుట్టూ,పెద్దల చుట్టూ, నాయకుల చుట్టూ తిరిగిన రైతులు కన్నీళ్ల పర్యంతరమవుతూ మా సమస్యను పరిష్కరించే వాళ్లే లేరా ?మాకు మా కుటుంబాలకి ఆత్మహత్యలే శరణ్యమా? మా గోడు ఎవరికి విన్నవించుకోవాలి? మా సమస్యకు పరిష్కారం ఏది? ఏ నాయకుడైనా, చట్టమైన ,మమ్మల్ని ఆదుకుంటుందేమోనని ఎదురుచూస్తున్నారు. రైతులు ఎలాంటి అనాలోచిత నిర్ణయం తీసుకోకమునుపే పెద్దలు కానీ చట్టం కానీ వీరి సమస్యకు పరిష్కారం చూపినట్లయితే కథ సుఖాంతం అవుతుందని ప్రజలు కోరుతున్నారు.



## గండిపాలెం జలాశయంలో విగ్రహాల నిమజ్జనం అనుమతి లేదు



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి మండలం గండిపాలెం జలాశయం నందు ప్రస్తుతం నీటిమట్టం అడుగంటినందున వినాయకుని విగ్రహాలు ఎవరు కూడా జలాశయం నందు నిమజ్జనం చేయరాదని ఉదయగిరి ఇరిగేషన్ ఇంచార్జ్ డిఈఈ చంద్రమౌళి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ప్రజలు అందరూ సహకరించి జలాశయం నందు కాకుండా వేరే చోట నిమజ్జనం చేసుకోవాల్సిందిగా కోరారు. అలా ఎవరైనా నిబంధనలు అతిక్రమించే జలాశయం నందు విగ్రహాలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

## స్లాబ్ వేశారు క్యూరింగ్ మరిచారు


**ఉదయగిరి ప్రభ సి ఇన్చార్జ్:**ఉదయగిరి మండలం కొండాయపాలెం పంచాయతీ జగనన్న లే అవుట్ లలో నిర్మిస్తున్న పక్కా గృహాల్లో అవినీతి తాండవిస్తోంది. పక్కా గృహాల నిర్మాణాన్ని దక్కించుకున్న గుత్తేదారు రెండు పక్కా గృహాలకు వారం క్రితం స్లాబులు వేశారు. స్లాబు వేసి అనంతరం కట్టలు కట్టి నీటితో క్యూరింగ్ నిర్వహించాలి. స్లాబ్ ను 15 నుంచి 20 రోజులు దాకా నీటితో క్యూరింగ్ చేపట్టితే స్లాపు గట్టిగా ఉంటుంది. గుత్తేదారు స్లాప్ వేసి వారం అవుతున్న నీరు పట్టకపోవడంతో స్లాబ్ గట్టిదనం కోల్పోయి దెబ్బతినే అవకాశం ఉందని లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయం హౌసింగ్ శాఖ డిఈ, ఏఈ లకు తెలిసిన పట్టించుకోవడంలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నీటితో క్యూరింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## ప్రభ కథనంతో ఉదయగిరిలో పారిశుద్ధ్యం పనులు



ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్: ఉదయగిరి పట్టణంలో మంగళవారం పారిశుద్ధ్యం పనులకు శ్రీకారం చుట్టారు. ప్రభలో ప్రచురితమైన ఉదయగిరిలో డెంగ్యూ జ్వరాలు విజృంభణ అనే కథనానికి స్పందించిన సర్పంచి పాములూరు సామ్రాజ్యం, ఉపసర్పంచ్ ముత్తుజా హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల్లో మురికిని తొలగించి బ్లీచింగ్ చల్లారు. దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

## కంపసముద్రం రిటైర్డ్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మృతి



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** మర్రిపాడు మండల జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి అన్న రిటైర్డ్ కంపసముద్రం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మల్లు వెంకట రమణారెడ్డి(73) మంగళవారం మధ్యాహ్నం1:30 గంటలకు ఉదయగిరిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన అంత్యక్రియలు 27 వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల లోపు మా స్వగ్రామమైన కంప సముద్రం గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## విగ్రహ ఏర్పాట్లకు అనుమతి తప్పనిసరి



**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం** వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని బుచ్చిరెడ్డిపాలెం సిఐ శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు బుచ్చి పోలీస్ కార్యాలయంలో ఎస్సై సంతోష్ రెడ్డి తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండో విధానం ద్వారా గణేష్ సేవ్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత పత్రాలు స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేసి అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు తెలిపే సూచనలు పాటించాలని తెలిపారు. డీజే లకు అసలీల నృత్యాలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. వినాయక మండపం ఏర్పాటు చేసే ప్రదేశంతో పాటు నిమజ్జనం చేసే ప్రదేశాలు పోలీసులకు ముందుగా తెలియజేయాలని పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా అర్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాళెం** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని సల్మాపురం గ్రామం హరిజనవాడలో టిడిపి యువ నాయకుడు ఎర్రబెల్లి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయుడు డాక్టర్ అర్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాము 40 సంవత్సరాలుగా పలు సమస్యలను ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తానని ధైర్యం ఇచ్చారన్నారు. ఆయన పేదలతో మమేకమయ్యే తీరు,పేదల సమస్యలను ఆలకించే ధోరణి మాలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. అర్జున్ రెడ్డి ఒకవైపు వైద్య సేవలో,మరోవైపు ప్రజాసేవలో చురుగ్గా పాల్గొంటూ పేదల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఆయన నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంపల పెంచలయ్య, ఎర్రబెల్లి శ్రీహరిబాబు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.